# అభివృద్ధిని చూసి గెలిపించండి

- అన్ని వర్గాల సంక్షేమానికి కృషి
- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- మరోసారి భారీ మెజార్టీతో గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ నవంబర్ 7: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర ఏండ్లలో తెలంగాణ ప్రభుత్వం చేసిందన్నారు.ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక కార్యక్రమాలు తమ ప్రభుత్వం చేసిందని వివరించారు. గ్రేవ్‌యార్డ్‌లు, మసీదులు, చర్చిల అభివృద్ధి మరమ్మతుల కోసం అధిక నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. పండుగలను కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. అభివృద్ధి ప్రదాత మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు తమ సంపూర్ణ మద్దతు అని పాల్గొన్న ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ప్రతినిధులు ప్రశాంత్, జయరాజ్, సామెల్, దయాకర్, శ్యామ్‌సన్, సుధీర్‌కుమార్, ముస్లిం ప్రతినిధులు ఖలీల్, ఫహీం, నోమాన్, అబ్బాస్, రజాక్, కరీం, అఖిల్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

- బేగంపేట్,నవంబర్ 7: తెలంగాణ రాష్ట్రంలోనే సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఓటర్లను కోరారు. మంగళవారం బేగంపేట్‌లోని పాటిగడ్డ కాలనీ, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ, దేవుడి బస్తీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యకర్తలో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

- బేగంపేట్,నవంబర్ 7: దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు అందించేందుకు కృషి చేయడంతో పాటు దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ అన్నారు. ప్రతి వర్గాన్ని ఆదరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమతిగా మూడోసారి ముఖ్యమంత్రి ఆయ్యే అవకాశం కల్పించాలని కోరుతూ తలసాని శ్రీనివాస్‌యాదవ్ మద్దతుగా మంగళవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వివిధ దేవాలయాలతో పాటు ఓల్డ్ బోయిగూడ ప్రాంతాల్లో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- బన్సీలాల్‌పేట్,నవంబర్ 7: మంత్రి తలసానికి మద్దతుగా భోలక్‌పూర్‌లోని మసీదు వద్ద ప్రజలను కలిసిన బీఆర్ఎస్ మైనారిటీ సెల్ నాయకులు మాజిద్ షరీఫ్ శాహెద్, మహ్మద్ అయూబ్, మహ్మద్ గౌస్, షేక్ షరీఫ్, దస్తగీర్ పాషా ప్రచారం నిర్వహించారు. మైనారిటీల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్‌కే తాము అండగా ఉంటామని వారు అన్నారు.

- బన్సీలాల్‌పేట్,నవంబర్ 7: మంత్రి తలసానికి మద్దతుగా పీఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ జీవితాలను మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే తాము స్వచ్ఛందంగా మద్దతు ఇస్తామని లబ్ధిదారులు తెలిపారు. బీఆర్ఎస్ ఇన్‌చార్జిలు పవన్‌కుమార్ గౌడ్, బాల్‌రాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, నాయకులు లక్ష్మీపతి, అరుణ్ గౌడ్, ప్రేమ్‌కుమార్, రజాక్, కృష్ణ, కుమార్ యాదవ్, దేశపాక శ్రీను, విజయ్‌శంకర్, చాంద్ పాల్గొన్నారు.




బేగంపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి,తదితరులు



ప్రచారం చేస్తున్న రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్




ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మైనారిటీ సెల్ నాయకులు మాజిద్, షరీఫ్ షాహెద్



తలసానిని గెలిపించాలని కోరుతున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ గౌడ్



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కుశాల్, కౌసల్య, దుర్గ, అరుణ



బోయిగూడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



చాచానెహ్రూనగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత

## రేపు మంత్రి తలసాని నామినేషన్ దాఖలు

బేగంపేట్ నవంబర్ 7 : సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నట్టు వెల్లడించారు. శనివారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ తేదీ ఉదయం 10 గంటలకు బన్సీలాల్‌పేట్ డివిజన్ జబ్బార్ కాంప్లెక్స్ నుంచి నామినేషన్ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. జబ్బార్ కాంప్లెక్స్ నుంచి బైబిల్‌హౌజ్, సిటిలైట్ చౌరస్తా, బాటా, ప్యాట్నీ సెంటర్ మీదుగా మారేడ్‌పల్లిలోని మున్సిపల్ జోనల్ కార్యాలయంలో ఉన్న బేగంపేట్ సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. వేలాది అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటి వరకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో రెండు దఫాలుగా ప్రచారం చేసినట్టు తెలిపారు. ప్రచారంలో అన్ని వర్గాల వారు, సిక్కులు, జైన్‌లు, క్రిస్టియన్ మైనార్టీలు ఇలా ప్రతి వర్గానికి చెందిన తమకు మద్దతు ఇస్తున్నట్లు వివరించారు.సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు.

## శాంతి భద్రతలో తెలంగాణ నంబర్‌వన్




తలసానిని సత్కరిస్తున్న బెంగాళి సమాజ్ ప్రతినిధులు

బేగంపేట్ నవంబర్ 7: శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సోమవారం రాత్రి రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కళాసిగూడ బెంగాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కొన్ని వర్గాల ప్రజలు ఆందోళనకు గురయ్యారని కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనుమానాలను తొలగించిందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జరుగుతున్నాయని తెలిపారు. బెంగాళీలకు తాను అన్ని విధాలుగా సహకరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, జగదీశ్‌వర్మ, పబ్బా ప్రకాశ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

అమీర్‌పేట్, నవంబర్ 7 : అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ శేషుకుమారి ఆధ్వర్యంలో బల్కంపేట బస్తీ సమీపంలోని పీర్ల కొట్టం లైన్‌కు చెందిన యువకులు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పక్షాలకు చెందిన యువకులకు శేషుకుమారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తామంతా బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గెలుపునకు కృషి చేస్తామని యువకులు పేర్కొన్నారు. నాయకులు హనుమంతరావు, సంతోష్ మణికుమార్, అశోక్‌యాదవ్, కూతురు నర్సింహ పాల్గొన్నారు.



మాజీ కార్పొరేటర్ శేషుకుమారి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు